జాతీయ వార్తను
ఈ-పేపర్‌లోనూ,
డబ్ల్యుడబ్ల్యూడబ్ల్యూ.జాతీయవార్త.
కామ్‌లో కూడా వీక్షించవచ్చు.

epaper:jatheeyavaartha.com
www.jatheeyavaartha.com

# జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక

చదవండి.. చదివించండి..
జాతీయ వార్త
తెలుగు దినపత్రిక
మా పత్రిక అభివృద్ధికి పాఠకులు, శ్రేయోభిలాషులు, మిత్రులు, అధికారులు సహకరించాలని మనవి. మీమీ మండలాల్లో ఏమైనా సమస్యలు ఉన్నాయా.. ఎవరైనా ఇబ్బందులు పెడుతున్నారా.. అయితే వాటిని మా దృష్టికి తీసుకురండి.. వాటిని జాతీయ వార్త తెలుగు దిన పత్రిక ద్వారా ప్రచురించి మీ సమస్యలను రాజకీయ నాయకులు, అధికారుల దృష్టికి వెళతాం - ఎడిటర్, ఫోన్: 9963063761
epaper:jatheeyavaartha.com www.jatheeyavaartha.com

బుధవారం | 14-08-2024 | శ్రీకాకుళం | సంపుటి: 2 సంచిక: 99 పేజీలు: 8 వెల: రూ.7

## రింగురోడ్డుతో..

# సిక్కోలుకు మహర్దశ

* ఏడాదిలో పనులు మొదలుపెట్టాలి
* నాగావళి తీరంలో పర్యాటకానికి ప్రాధాన్యం
* కొవ్వాడ సమస్యలను పరిష్కరించాలి
* రాష్ట్ర వ్యవసాయ శాఖమంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు
* వివిధ శాఖల అధికారులతో సమీక్ష

**శ్రీకాకుళం, ఆగస్టు 13 (వార్త):** శ్రీకాకుళం నగరం చుట్టూ ప్రతిపాదిత అవుటర్ రింగ్ రోడ్డు (ఓఆర్‌ఆర్) నిర్మాణానికి మళ్లీ కదలిక వచ్చింది. గత టీడీపీ ప్రభుత్వంలో ఈ ప్రతిపాదనలు వచ్చాయి. నగరపాలక సంస్థ అధికారులు మ్యాపింగ్ కూడా చేశారు. దీనికి సంబంధించి రోడ్డు ఏవిధంగా రూపొందించాలన్న దానిపై పెద్ద ఎత్తున కసరత్తు కూడా చేశారు. ప్రతిపాదిత ప్రాంతాల్లో సర్వే కూడా చేశారు. ఆ తర్వాత వైసీపీ ప్రభుత్వం రావడంతో ఈ ప్రతిపాదన మరుగున పడింది. మళ్లీ కూటమి ప్రభుత్వం రావడంతో ఈ ప్రతిపాదనలు వచ్చాయి. జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశమందిరంలో కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్‌తో కలిసి శ్రీకాకుళం మున్సిపల్ కార్పొరేషన్, దేవాదాయ, గనులు భూగర్భ, కొవ్వాడ తదితర ముఖ్య శాఖల జిల్లా ఉన్నతాధికారులతో మంగళవారం రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు సమావేశమయ్యారు. అవుటర్ రింగ్‌రోడ్డు నిర్మాణానికి ప్రాధాన్యమివ్వాలని, ఏడాదిలో పనులు మొదలు పెట్టేలా ప్రణాళికలు రూపొందించాలని వ్యవసాయ శాఖా మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లా కేంద్రం చుట్టూ 36 కి.మీ పొడవునా 200 అడుగుల వెడల్పుతో 18 గ్రామాలను కలుపుతూ ఓఆర్‌ఆర్ నిర్మాణం చేపడతామన్నారు. ఇందుకోసం 542 ఎకరాల భూ సేకరణ చేయాల్సి వుందని, ప్రాజెక్టుకు అన్ని అనుమతులు తీసుకుని ప్రజాభిప్రాయ సేకరణ చేసి ముందుకు వెళ్లాలని సూచించారు. శ్రీకాకుళం కార్పొరేషన్ కు ప్రస్తుత ఉన్న కార్యాలయ భవనం స్థానంలో కమర్షియల్ కాంప్లెక్స్ తో కూడిన నూతన కార్యాలయాన్ని నిర్మించాలని చెప్పారు. డే నైట్ కూడలి నుంచి 7 రోడ్ల కూడలి వరకూ రోడ్డు మధ్యలో ఉన్న మొక్కలను వెంటనే తొలగించి ఆహ్లాదాన్ని ఇచ్చే మొక్కలను నాటాలని, అలాగే సబ్ సర్ఫేస్ డైక్ నుంచి రెల్లి వీధి వరకూ నాగావళి నదికి కరకట్ట నిర్మాణం యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలన్నారు. స్థానిక ఎమ్మెల్యే గొండు శంకర్ తో సమన్వయం చేసుకొని యంత్రాంగం పనిచేయాలని సూచించారు.

### మిర్తి బట్టి పనులు మొదలు పెట్టాలి..

నగరంలో నీరు నిలిచి పోకుండా వెంటనే 7.5 కి.మీ మేర మిర్తి బట్టి, సీవేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్ పనులకు నిధులు అందుబాటులో ఉన్నాయని పనులు వెంటనే మొదలు పెట్టాలని ఆదేశించారు. గతంలో 20శాతం పనులు మాత్రమే జరిగాయని అధికారులు పేర్కొనడంతో వెంటనే అంచనాలు సవరించి టెండర్లు పిలవాలన్నారు. డే నైట్ నుంచి ఆర్టీసీ బస్టాండ్ వరకూ 80 అడుగుల వరకూ రోడ్డు విస్తరించాలని, బలగ వరకూ విస్తరణ పనుల్లో నష్టపోయిన వారికి టి.డి.ఆర్ లు ఇవ్వాలని సూచించారు. పాత్రునివలస, పెద్దపాడులలో మంచినీటి సరఫరా పనులకు రూ.24 కోట్లతో పనులు మొదలు పెట్టాల్సి ఉందని, రిజర్వ్ సైట్ లలో పార్కులు ఏర్పాటు చేయాలని అన్నారు. గడచిన నెలన్నర రోజులుగా రూ కోటి ఖర్చుతో మరుగు కాలువల్లో పూడిక తీత పనులు చేస్తున్నట్లు కమిషనర్ ఓబులేసు తెలిపారు. విలీన గ్రామాల సమస్యలు పరిష్కరించి అభివృద్ధికి బాటలు వేయాలని, కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు సహకారంతో జిల్లా కేంద్రంలో అభివృద్ధికి అవకాశం ఉన్న పనులకు కేంద్రం నుంచి నిధులు విడుదల చేసుకునేలా ప్రణాళికలు రూపొందించాలని ఆదేశించారు.

### 46 మందిని తొలగించండి..

అరసవిల్లి దేవస్థానానికి వచ్చే భక్తుల సౌలభ్యం కోసం ఇంద్ర పుష్కరిణి వెనక నుంచి కొత్త మార్గాన్ని ప్రతిపాదించాలని ఆదేశించారు. దేవాలయ ఆధీనంలో ఉన్న దుకాణాలకు వేలంపాట నిర్వహించాలని, అనధికార ఉద్యోగాలు చేస్తున్న 48 మందిని వెంటనే విధుల నుంచి తొలగించాలని స్పష్టం చేశారు. శ్రీకూర్మం పుష్కరిణి దారుణంగా ఉందని, దాన్ని సుందరీకరించాలని ఆదేశించారు.



### ఇసుకపై ఉదాసీనత వద్దు..

ఇసుక పై ప్రభుత్వం నూతన పాలసీ ప్రకటించే వరకూ అక్రమ ఇసుక అనే మాటే రాకూడదని గనులు భూగర్భ శాఖ అధికారులను హెచ్చరించారు. కొవ్వాడ అణు విద్యుత్ కేంద్రానికి సంబంధించి స్థానికుల అభ్యంతరాలను పరిగణలోకి తీసుకొని సత్వరమే ఆయా సమస్యలను పరిష్కరించాలని మంత్రి ఆదేశించారు. సమీక్షకు జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్, శ్రీకాకుళం, ఎచ్చెర్ల ఎమ్మెల్యేలు గొండు శంకర్, ఎన్ ఈశ్వరరావు, ఆర్డీవో సిహెచ్ రంగయ్య, మున్సిపల్ ఇంజనీరింగ్ ఈఈ సుగుణాకర రావు, అరసవెల్లి డిప్యూటీ కమిషనర్ ఎస్.చంద్ర శేఖర్, కొవ్వాడ డిప్యూటీ కలెక్టర్ లక్ష్మీనారాయణ, గనులు భూగర్భ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ ఎస్. సత్యనారాయణ, తదితరులు హాజరయ్యారు.

## నగరంలో..

# హర్ ఘర్ తిరంగా ర్యాలీ




**శ్రీకాకుళం, ఆగస్టు 13(వార్త):** ప్రతి ఒక్కరిలో జాతీయ భావం, దేశభక్తిని పెంపొందించేందుకే 'హర్‌ఘర్ తిరంగా' కార్యక్రమం దోహదపడుతుందని బీజేపీ శ్రీకాకుళం జిల్లా అధ్యక్షుడు బిర్లంగి ఉమామహేశ్వరరావు అన్నారు. భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పిలుపు మేరకు హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా భారతీయ జనతా పార్టీ యువ మోర్చా విభాగం ఆధ్వర్యంలో శ్రీకాకుళం జిల్లా కేంద్రంలో హర్ ఘర్ తిరంగా ర్యాలీని మంగళవారం నిర్వహించారు. ఉమెన్స్ కాలేజ్ దగ్గర నుంచి సూర్య మహల్ జంక్షన్ మీదుగా ఏడు రోడ్ల కూడలికి అక్కడి నుంచి సూర్యమహాల్ జంక్షన్ వరకూ తిరంగా ర్యాలీ చేశారు. భారత్ మాతా కీ జై.. వందే మాతరం అంటూ నినాదాలతో నగరం మార్మోగింది. వర్షంలోనూ విద్యార్థులు, నగరపౌరులు, బీజేపీ శ్రేణులు ఉత్సాహంగా ర్యాలీలో పాల్గొని దేశభక్తిని చాటారు. కార్యక్రమంలో యువ మోర్చా జిల్లా అధ్యక్షుడు బూరె నరేంద్ర చక్రవర్తులు హర్ ఘర్ తిరంగా ఉత్తరాంధ్ర ఇన్చార్జ్ పూడి తిరుపతిరావు, రాష్ట్ర సెల్స్ డిపార్ట్ మెంట్ కో ప్రబారి పైడి వేణుగోపాలరావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అట్టాడ రవి బాబ్జీ, జాతీయ కౌన్సిల్ సభ్యుడు చల్లా వేంకటేశ్వరరావు, బీజేవైఎం హర్ ఘర్ తిరంగా శ్రీకాకుళం జిల్లా ఇంచార్జ్ రాజేంద్ర నాయుడు, జిల్లా యువ మోర్చా ప్రధాన కార్యదర్శి గుజ్జుల రాజు వెంకట్, మహిళా మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సూర్య కుమారి, చల్లా వెంకటేశ్వరరావు, మదన్ మోహన్, అప్పలరాజు, రాజ్ కుమార్ రెడ్డి, సిరిపురం తేజేశ్వరరావు, అన్నెపు ఉమామహేశ్వరరావు, పసుపులేటి సురేష్ సింగ్, పూజారి చెల్లయ్య, చింతపల్లి దుర్గారావు గాంధీ, గోపి, పూడి ఆదిత్య, విద్యార్థులు పాల్గొన్నారు.

జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం





# విశ్రాంత ఏఎస్ఐకు ఇండియన్ పోలీస్ మెడల్

నరసన్నపేట, ఆగస్టు 13(వార్త): పోలీస్ శాఖలో ఏఎస్ఐగా పని చేసి, ఉద్యోగ విరమణ చేసిన బెహరా నాగ భూషణరావు ఇండియన్ పోలీస్ మెడల్‌కు ఎంపికయ్యారు. 1984లో ఏఆర్ పోలీస్ కానిస్టేబుల్‌గా పోలీస్ శాఖలో చేరిన ఆయనకు 2023కు సంబంధించి ఈ పురస్కారం దక్కింది. ఈ మెడల్‌ను రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నుంచి ఆయన ఈనెల 15వ తేదీన అందుకోనున్నారు.

ఈ సందర్భంగా నాగభూషణరావుకు నరసన్నపేట సీఐ శ్రీనివాస రావు, ఎస్ఐ, బి.అశోక్‌బాబు, పోలీసు సిబ్బంది అభినంద నలు తెలిపారు.

# దివ్యాంగురాలికి ఆపన్న హస్తం





మందస, ఆగస్టు 13 (వార్త): ఓ దివ్యాంగురాలికి వివిధ స్వచ్ఛంద సంస్థలు చేయూత అందించాయి. బట్టిగళ్లూరు గ్రామానికి చెందిన వై.జానకమ్మకు రెండు కాళ్లూ పనిచేయవు. దీనికి పేదరికం కూడా తోడై జీవనం కష్టతరమైంది. ఆమె దుస్థితిని చూసి చలించిన సిద్ధి స్వావ లంబన, గురుదేవ చారిటబుల్ ట్రస్టు, మదర్‌థెరిసా వలంటరీ ఆర్గనైజేషన్ ప్రతి నిధులు ఆదుకున్నారు. జీవనోపాధికి ఓ దుకాణాన్ని సమకూర్చారు. ఆ షాపును మంగళవారం ప్రారంభించి, ఆమెకు ఓ దారి చూపారు. తనకు సాయం చేసిన వారికి ఆమె కృతజ్ఞతలు తెలిపారు. కార్య క్రమంలో మదర్‌థెరిసా వలంటరీ ఆర్గనై జేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మల్లారెడ్డి భాస్కరరావు, బీసీ రెడ్డిక సాధికారిక సమితి రాష్ట్ర కన్వీనర్ కొండ శంకరరెడ్డి, బీసీ సంక్షేమ సంఘం జాతీయ యువజన అధ్యక్షుడు గోరు ఢిల్లేశ్వరరావు(ఇచ్ఛాపు రం), సోషల్‌వర్కర్, తెలుగుదేశ పార్టీ యువ నాయకుడు ఔగాన ఈశ్వరరావు, చింతాడలక్ష్మీనారాయణ, యానాది వాసు, కోనారి సింహాద్రి, మద్ది సురేష్, అల్లుమల నారాయణరావు, యానాది శరత్, కడి యం రాజు, మల్లారెడ్డి జగన్, తలగాన మహేశ్, ఎం.మోహనరావు, సీహెచ్ భూపతిరావు తదితరులు పాల్గొన్నారు.

# మహిళా పారిశ్రామికవేత్తలకు ప్రోత్సాహం




సంతబొమ్మాళి, ఆగస్టు 13(వార్త): మహిళలను పారిశ్రామికవేత్తలుగా ప్రోత్స హించడమే తమ లక్ష్యమని ఐసీడబ్ల్యూడీఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ పి.శ్రీనివాసరావు అన్నారు. హనుమంతునాయుడుపేటలో ఆ సంస్థ ఆధ్వర్యంలో మైక్రో లెండింగ్‌లో భాగంగా నిత్యావసరాలను మంగళవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శ్రీని వాసరావు మాట్లాడుతూ తమ సంస్థ రైతులు, మహిళల ఆర్థికాభివృద్ధికి ఎన్నో కార్యక్రమాలు చేపడుతోందన్నారు. వీటిని ఉపయోగించుకొని వారు ఆర్థికంగా అభి వృద్ధి చెందాలని సూచించారు. వలసల నివారణకు స్థానికంగా ఉపాధి అవకా శాలు కలగజేస్తామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 56వేల మహిళా సంఘాలకు స్వయం ఉపాధి కల్పించామని తెలిపారు. మహి ళల జీవనోపాధికి ఉపయోగపడే వివిధ రకాల వస్తు ఉత్పత్తి శిక్షణ, పరిశ్రమ స్థాప నకు పూర్తి సహకారం అందిస్తామన్నారు . కార్యక్రమంలో శ్రీకాకుళం, విజయనగరం జిల్లా ప్రాజెక్టు మేనేజర్లు జి.శ్రీనివాసరావు, అల్లు పోలినాయుడు, శ్రీకాకుళం, విజయ నగరం డివిజనల్ మేనేజర్లు కృష్ణ, శ్రీని వాస్, సంతబొమ్మాళి, టెక్కలి మండల గ్రామాల కోఆర్డినేటర్లు చిన్నారెడ్డి, చరణ్, వివిధ మహిళలు తదితరులు పాల్గొన్నారు

# 1200 లీటర్ల బెల్లం ఊట ధ్వంసం



మెళియాపుట్టి, ఆగస్టు 13 (వార్త): మెళియాపుట్టి మండల పరిధిలోని ఎస్సీపీ కొత్తూరు పరిసర ప్రాంతాల్లో 1200 లీటర్ల పులిసిన బెల్లం ఊట, 20లీటర్ల సారా ధ్వంసం చేసినట్లు ఎస్ఈబీ అధికారులు తెలిపారు. శ్రీకాకుళం ఎన్‌ఫోర్స్‌మెంట్ సూపరింటెండెంట్ తిరుపతిరావునాయుడు ఆదేశాల మేరకు మంగళవారం తమ సిబ్బందితో దాడులు నిర్వహించామన్నారు. ఈ దాడుల్లో టెక్కలి ఎస్ఈబీ సీఐ రాజశేఖర్‌నాయుడు, సిబ్బంది పాల్గొన్నారు.

## పేదలకు అన్నదానం



మందస, ఆగస్టు 13 (వార్త): మందస మండలంలోని సొండిపూడి గ్రామానికి చెందిన రౌతు పోలమ్మసేవాసమితి. మద్ది సత్యం, గీత దంపతుల ఆధ్వర్యంలో పేద లకు అన్నదానం చేసింది. దివ్యాంగులు, భిక్షాటకులు, అనాథలు, వృద్ధులకు ఆహారం ప్యాకెట్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆ సంస్థ అధ్యక్షుడు ఔగాన ఈశ్వరరావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సమాజసేవ చేయాలని పిలుపునిచ్చారు. మానవసేవే మాధవుని సేవగా గుర్తించి, సాయపడాలని కోరారు. కార్యక్రమంలో సురేష్, కాళీ తదితరులు పాల్గొన్నారు.

## బొగాబందకు రక్షిత తాగునీరందిస్తాం



మందస, ఆగస్టు 13 (వార్త): మందస మండలంలోని బొగాబంద గ్రామానికి తాగునీరందిస్తామని జనసేన పార్టీ సమన్వయకర్త డాక్టర్ వేగులాడ దుర్గారావు అన్నారు. మంగళవారం ఆయన ఆ గ్రామంలో పర్యటించగా..తాగునీటి ఇబ్బందు ను ఆయనకు గ్రామస్తులు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2019లో ప్రధాని మోదీ జల్ జీవన్ మిషన్ పథకం ద్వారా దేశంలో 17 కోట్ల గృహాలకు అందించాలనుకున్నారన్నారు. కానీ రాష్ట్రంలో గత ప్రభుత్వంలో అది జరగలేదన్నారు. వీలైనంత త్వరలో అన్ని గ్రామాలకు రక్షిత మంచినీరందిస్తామ న్నారు. ఆయన వెంట ఆ పార్టీ నాయకులు వంశీకృష్ణ చౌదరి, ధర్మారావు, చిరంజీవి కూడా ఉన్నారు.

## బోధన, అభ్యసనా స్థాయి మెరుగుపడాలి

నరసన్నపేట, ఆగస్టు 13 (వార్త): బోధన, అభ్యసనా స్థయి మరింత మెరుగు పడేలా కృషి చేయాలని ఎంఈవో పేడాడ దాలినాయుడు సూచించారు. మంగళ వారం ఆయన చేనులవలస, ముసిడిగట్టు పంచాయతీలోని ప్రాథమిక పాఠశాల లను పరిశీలించారు. విద్యార్థుల అభ్యసనను అడిగి తెలుసుకున్నారు. మెరుగైన ఫలితాలు సాధించేలా ప్రాథమిక స్థాయి నుంచే ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు. మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు.




## 16 నుంచి రెవెన్యూ సదస్సులు

సారవకోట, ఆగస్టు 13 (వార్త): రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఈ నెల 16 నుంచి రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తామని సారవకోట తహసీల్దార్ విజయలక్ష్మి తెలిపారు. మంగళవారం ఆమె ఈ సదస్సుల షెడ్యూల్ విడుదల చేశారు. మండలంలో 42 రెవెన్యూ గ్రామాలు ఉన్నాయన్నారు. ఆయా గ్రామాల్లో నిర్వహించే సదస్సుల వివరా లను సిద్ధం చేశామన్నారు. సదస్సులో సంబంధిత అధికారులు తప్పనిసరిగా పాల్గొనాలని ఆదేశించారు.


**పోలాకి:** ప్రభుత్వ ఆదేశాల మేరకు 45 రోజులపాటు రెవెన్యూ గ్రామాలలో సదస్సులు నిర్వహిస్తామని నరసన్న పేట, పోలాకి తహసీల్దార్లు సత్యనారా యణ, సురేష్‌కుమార్ తెలిపారు. మంగ ళవారం నరసన్నపేట తహసీల్దార్ కార్యాలయంలో వారు మాట్లాడారు. ఈనెల 16వ తేదీ నుంచి ఈ సదస్సులు ప్రారంభమవుతాయన్నారు.

**జలుమూరు:** గ్రామాల్లో చోటు చేసుకుంటున్న భూ సమస్యల పరి ష్కారానికే ప్రభుత్వం రెవెన్యూ సద స్సులు ఏర్పాటు చేస్తోందని తహసీల్దార్ జి.లక్ష్మీనారాయణ తెలిపారు. మంగళ వారం జలుమూరు తహసీల్దార్ కార్యా లయంలో ఆయన మాట్లాడారు. మండ లంలో 34 రెవెన్యూ గ్రామాలు ఉన్నా యని తెలిపారు. ఆయా గ్రామాల్లో ఈ నెల 16 నుంచి సెప్టెంబరు 30 వరకు ఈ సదస్సులు నిర్వహిస్తున్నామని ఆయన స్పష్టం చేశారు. ప్రజలు వీటిని సద్వినియోగం చేసుకోని, తమ భూసమస్యలను పరిష్కరించుకోవాలని ఆయన సూచించారు.



# శ్రీముఖలింగంలో పారిశుధ్య లేమి

(జలుమూరు)




శ్రీముఖలింగంలో ఎక్కడ చూసినా మురుగు నీరు నిల్వ ఉంటోంది. డ్రైనేజీ మూసేయడంతో సచివాలయం పక్కన ఉన్న కొళాయి వాడుక నీరు నిల్వ ఉండి పోతోంది.దీంతో దోమలు ఎక్కువగా పెరి గిపోతున్నాయి. సచివాలయం ఎదురుగా ఉన్న ప్రభుత్వ హోమియో హాస్పిటల్ దగ్గర కూగా ఇదే పరిస్థితి నెలకొంది. దీంతో గ్రామ ప్రజలు తీవ్ర సమస్యలు ఎదుర్కొంటున్నారు. ఇక గ్రామంలో చెత్త గురించి ఎంత తక్కువ మాట్లాడితే అంత మంచిది. అసలు చెత్త శుభ్రం చేసే వారు లేరు. కానీ పంచాయతీ సిబ్బంది పట్టించుకున్న దాఖలాలు లేవు. ఇప్పట కైనా వారు స్పందించి చర్యలు తీసుకోవా లని పలువురు కోరుతున్నారు.

## డ్రగ్స్‌ను నివారిద్దాం

నరసన్నపేట, ఆగస్టు 13(వార్త): డ్రగ్స్ నివారణకు ప్రతి ఒక్కరూ కదలి రావాలని ప్రిన్సిపల్ శాంతి హేమ్ అన్నారు. సోమ వారం నరసన్నపేటలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులతో ప్రతిజ్ఞ కార్యక్ర మం చేపట్టారు. డ్రగ్స్ లేని సమాజంగా తీర్చిదిద్దాలని ఆమె పిలుపునిచ్చారు.



జాతీయ
వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

## డిగ్రీ కళాశాలకు రూ.5 కోట్లు మంజూరు

ఆమదాలవలస, ఆగస్టు 13 (వార్త): ఆమదాలవలస ప్రభుత్వ డిగ్రీ కళాశాల అభివృద్ధికి రూ.5 కోట్ల నిధులు మంజూరైనట్లు శాసనసభ్యులు కూన రవికుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నిధులు ప్రధానమంత్రి ఉచ్చతార్ శిక్ష అభియాన్ ద్వారా మంజూరైనట్లు పేర్కొన్నారు.

ఈ నిధులను కళా శాలకు సంబంధించిన నూతన భవన నిర్మాణ పనులు, ఇతర మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేసేందుకు వినియోగించనున్నట్లు తెలిపారు.



## ఉపాధ్యాయ ఐక్యవేదిక నిరసన



నరసన్నపేట, ఆగస్టు 13(వార్త): పని సర్దుబాటు విధానంతో ఉపాధ్యాయులకు నష్టం చేకూరుతోందని.. నరసన్నపేట మండల విద్యాశాఖ కార్యాలయం ఆవరణలో ఉపాధ్యాయులు నిరసన తెలిపారు. రాష్ట్ర ఉపాధ్యాయ సంఘాల పిలుపు మేరకు 117జీవోకు వ్యతిరేకంగా దీనిని చేపట్టారు. ప్రతి మండలంలో ఉపాధ్యాయుల మిగులు పోస్టులకు కౌన్సిలింగ్ నిర్వహిస్తామని.. ప్రభుత్వం జారీచేసిన జీవోతో ఉపాధ్యాయులకు తీవ్రనష్టం జరుగుతుందన్నారు. దీనిని వెంటనే నిలుపుదల చేయాలని మండల విద్యాశాఖ అధికారులకు వినతిపత్రం అందజేశారు.

## విద్యార్థుల చైతన్య ర్యాలీ



నరసన్నపేట, ఆగస్టు 13 (వార్త): స్వాతంత్ర్య వేడుకలలో భాగంగా ప్రతి ఒక్క ఇంటిపై జాతీయ జెండాని ఎగరవేయాలనే ఉద్దేశంతో జేబీటీ పాఠశాల చిన్నారులు, ఉపాధ్యాయ సిబ్బంది సారవకోట మండలంలోని అవలింగి, బుడితి, చీడిపూడి గ్రామాల్లో చైతన్య ర్యాలీ నిర్వహించినట్టు పాఠశాల వ్యవస్థాపకులు జోగి మహంతి మోహన్ గాంధీ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## సమస్యలను పరిష్కరించాలని వినతి



జలుమూరు, ఆగస్టు 13 (వార్త): జలుమూరు మండలం టెక్కలిపాడు గ్రామంలో పలు ప్రధాన సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యే బగ్గు రమణ మూర్తికి వినతిపత్రాలను అందజేశారు. గ్రామ దేవత ఆలయానికి విద్యుత్ సదుపాయం కల్పించాలని, టెక్కలిపాడు ఎత్తిపోతల పథకం ట్రాన్స్‌ఫార్మర్లు చోరీకి గురికావడంతో సాగునీరు అందక పొలాలు బీడులు బారుతున్నాయని వాపోయారు. వెంటనే విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్లు ఏర్పాటు చేసి రైతులను ఆదుకోవాలని కోరారు.

## దివ్యాంగుల హక్కులపై అవగాహన




జలుమూరు, ఆగస్టు 13(వార్త): దివ్యాంగుల హక్కులు, ప్రభుత్వ అవకాశాలపై జలుమూరు ప్రాథమిక పాఠశాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మెండ రామారావు ఆధ్వర్యంలో మంగళవారం న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా కోటబొమ్మాళి కోర్ట్ జూనియర్ సివిల్ జడ్జి ప్రసన్నలత దివ్యాంగుల హక్కులను వివరించారు. కార్యక్రమంలో కోటబొమ్మాళిమండల న్యాయసేవా సంఘం అధ్యక్షుడు శ్రీనివాసులు గారు, మండల విద్యాశాఖాధికారులు బి.మాధవ రావు, బీఎమ్ ప్రసాదరావు, ఉపాధ్యాయులు సతీష్, సమ్మిళిత విద్య ఉపాధ్యాయులు పి.రమేష్, పి.కృష్ణ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



## బీఎస్సీ పారా మెడికల్ ఫలితాల్లో

# 'బొల్లినేని' సత్తా

శ్రీకాకుళం, ఆగస్టు 13(వార్త): బీఎస్సీ పారా మెడికల్ డిగ్రీ ఫలితాల్లో బొల్లినేని మెడిస్కిల్స్ కళాశాల విద్యార్థులు విజయ దుదుంభి మోగించారు. ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం విడుదల చేసిన ఈ ఫలితాల్లో ఆప్టోమెట్రీ విభాగంలో వి.చిన్మయి, ఇమేజింగ్ టెక్నాలజీ విభాగంలో పి.లీలా మాధవి రాష్ట్రస్థాయిలో తొలి ర్యాంకులు సాధించి తమ ప్రతిభను చాటారు. అనస్తీషియా విభాగంలో పి.గీతిక రెండో ర్యాంకు సాధించారు. పెర్ఫ్యూజన్ విభాగంలో ఎం.శ్రావ్యశ్రీ ఐదో ర్యాంకు, డయాలసిస్ విభాగంలో వై సుష్మ భానోజీ ఐదో ర్యాంకు సాధించారు. ఈ సందర్భంగా ఆ కళాశాల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సీహెచ్ నాగేశ్వరరావు మాట్లాడుతూ అత్యుత్తమ బోధన, నిరంతర పర్యవేక్షణతో ఈ ఫలితాలు సాధించామని తెలిపారు. ప్రతి ఏడాది తమ కళాశాల విద్యార్థులు రాష్ట్రస్థాయిలో ర్యాంకులు సాధించడం గర్వ కారణంగా ఉందన్నారు. వీరే గాక ఈ ఏడాది ఎంతో మంది విద్యార్థులు ఉత్తమ ర్యాంకులు సాధించారన్నారు. ప్రస్తుతం ఈ ఏడాది ఈ కోర్సుల్లో ప్రవేశాలు జరుగుతున్నాయన్నారు. అనంతరం ఆయన ర్యాంకులు సాధించిన విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో అకడమిక్ డైరెక్టర్ సీహెచ్ లక్ష్మీ పద్మజ, సిబ్బంది పాల్గొన్నారు.



ర్యాంక్స్ సాధించిన విద్యార్థులతో బొల్లినేని మెడ్‌స్కిల్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సీహెచ్ నాగేశ్వరరావు తదితరులు

## బంతి సాగుతో మహిళా రైతులకు మేలు

ఆమదాలవలస, ఆగస్టు 13 (వార్త): బంతి సాగుతో మహిళా రైతులకు అధికంగా మేలు చేకూరుతుందని కృషివిజ్ఞాన కేంద్రం హార్టికల్చర్ ఆఫీసర్ వి. హరి కుమార్ సూచించారు. మంగళవారం మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో వెలుగు జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఏపీఎం. పైడి కూర్మారావు ఆధ్వర్యంలో నిర్వహించిన రైతు ఉత్పత్తిదారుల సమాఖ్య బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. మహిళా రైతులకు ప్రకృతి వ్యవసాయంలో చిరుధాన్యాలను పండించడంతోపాటు పుట్టగొడుగుల పెంపకం తేనె తయారీ, ఉద్యాన పంటలు లాభదాయకంగా ఉంటాయని తెలిపారు. బంతి, చామంతి మొదలగు పూల మొక్కల పెంపకం ద్వారా ఆదాయం బాగుంటుందని తెలిపారు.

కార్యక్రమంలో రైతు ఉత్పత్తి దారుల సమాఖ్య ప్రతినిధులు అనురాధ, మాలతి, రేణుక, బ్యాంక్ ఆఫ్ ఇండియా ఫీల్డ్ ఆఫీసర్ ప్రవీణ్‌కుమార్, సీసీ రామ ప్పడు తదితరులు పాల్గొన్నారు.



## పంటలకు ఈక్రాప్ తప్పనిసరి

ఆమదాలవలస, ఆగస్టు 13 (వార్త): పంటలకు ఈక్రాప్ నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి మెట్ట మోహనరావు అన్నారు. ఆమదాలవలస మండలం సైలాడ రెవెన్యూ గ్రామంలో ఈక్రాప్ నమోదు కార్యక్రమాన్ని మంగళవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు సాగు చేసే పంటలను ఈక్రాప్‌లో నమోదు చేసుకోవడంతో పంట విక్రయాలకు, ఇన్‌పుట్ సబ్సిడీ, ఇన్సూరెన్స్ వంటి వాటికి ఉపయోగకరంగా మారుతుందన్నారు. ఈక్రాప్ నమోదుకు సెప్టెంబర్ 15వరకు ప్రభుత్వం గడువు ఇచ్చినట్లు తెలిపారు. రైతులు తమ వివరాలను రైతు సేవా కేంద్రంలో గల వీఏఏకు అందజేసి నమోదు చేసుకోవాలని సూచించారు. ఈక్రాప్ నమోదు కాని రైతులకు పంట అమ్మకాలకు భవిష్యత్‌లో ఇబ్బందులు వస్తావని స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఏఈవో రమణమూర్తి, వీఏఏ రేణుక ఉన్నారు.



## దేశభక్తిని పెంపొందించేందుకే హర్ ఘర్ తిరంగా

మెళియాపుట్టి, ఆగస్టు 13 (వార్త): ప్రతి ఒక్కరిలో దేశభక్తిని పెంపొందించడమే హర్ ఘర్ తిరంగా ముఖ్యఉద్దేశమని పాతపట్నం నియోజకవర్గ బీజేపీ ఇన్‌చార్జి సలాన శరత్‌కుమార్ అన్నారు. ప్రధాని మోడీ పిలుపుమేరకు మంగళవారం పాతపట్నంలో ఆయన ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ దువ్వారి వీధి జంక్షన్ నుంచి కోర్టు కూడలి వరకు సాగింది. ఈ ర్యాలీలో అనేక అంశాలపై నినాదాలు చేసి ప్రజలకు అవగాహన కల్పించారు.

కార్యక్ర మంలో బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు బూరి నరేంద్ర, జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి సలాన రాఘవరావు, కార్యక్రమ కన్వీనర్ అన్నెపు ఉమామహేశ్వరరావు, మండల దేశం పార్టీ పట్టణ అధ్యక్షులు సైలాడ సతీష్, రాజా, కూటమి నాయకులు, మహేంద్ర జూనియర్ కళాశాల, అమరజ్యోతి హైస్కూల్ విద్యార్థులు, ఉపాధ్యాయులు, ప్రజలు, యువకులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



జాతీయ
# వార్త
తెలుగు దిన పత్రిక



## శ్రీకాకుళం



## భవానీ శంకర్‌కి కన్నీటి వీడ్కోలు

**పలాస, ఆగస్టు 13(నేడు న్యూస్):** పలాస వైసీపీ సీనియర్ నాయకుడు, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ మాజీ చైర్మన్ డబ్బీరు భవాని శంకర్ అంత్యక్రియల్లో పార్టీ నాయకులతో మాజీ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు పాల్గొన్నారు. భవానీశంకర్ మృతదేహానికి పలాస మున్సిపల్ చైర్మన్ బల్లా గిరిబాబుతో పాటు వివిధ హోదాల్లో ఉన్న నాయకులు కలిసి నివాళులు అర్పించారు. మంచినేతను కోల్పోయామని సీదిరి అప్పలరాజు అన్నారు. కొవిడ్ సమయంలో పలాస ప్రభుత్వ ఆసుపత్రి చైర్మన్‌గా ఆయన సేవలు మరువలేనివన్నారు. హాస్పిటల్ అదనపు నిర్మాణాల సమయంలో దగ్గరుండి నిర్మాణం చేపట్టి ప్రజలకు మెరుగైన సేవలు అందించడానికి ఎంతో కృషి చేశారని తెలిపారు.

# సోలార్ వాడకంపై అవగాహన అవసరం

*** విద్యుత్ ప్రమాదాలు అరికట్టడానికి వినియోగదారులు సహకరించాలి * సమస్యలు ఉంటే 1912 టోల్ ఫ్రీ నెంబర్‌కి సంప్రదించండి * ఏపీఈపిడిసిఎల్ ఎస్ఈ నాగిరెడ్డి కృష్ణమూర్తి**

**శ్రీకాకుళం, ఆగస్టు13 (వార్త):** సోలార్‌ను వాడడం వల్ల విద్యుత్ సమస్యకు శాశ్వత పరిష్కారంతో పాటు విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా ఉంటుందని ఏపీఈపిడిసిఎల్ ఎస్ఈ నాగి రెడ్డి కృష్ణమూర్తి అన్నారు. ఏపీఈపిడిసిఎల్ కార్యాల యంలోని తన ఛాంబర్‌లో మీడియాతో మాట్లాడారు. వినియోగదారులు తమ ఆండ్రాయిడ్ మొబైల్ గూగుల్ ప్లే స్టోర్ నుంచి, ఆపిల్ మొబైల్ యూజర్లు ఆపిల్ ప్లే స్టోర్స్ నుంచి పి.ఎమ్. సూర్యఘర్ మొబైల్ యాప్‌ను డౌన్ లోడ్ చేసుకొని రిజిస్ట్రేషన్, పూర్తి పేమెంట్, పూర్తి సబ్సిడీ వివరాలు తెలుసుకోవచ్చన్నారు. మొబైల్ యాప్ యూజర్లు యాప్ డౌన్లోడ్ అనంతరం రాష్ట్రం, జిల్లా, విద్యుత్ సరఫరా సంస్థ పేరు, 15 అంకెల విద్యుత్ బిల్లు సర్వీసు నెంబరు (గృహ విని యోగదారులు), విద్యుత్ బిల్లుకు అనుసంధానం అయిన మొబైల్ నెంబర్, ఇ-మెయిల్ పొందుపరిచి ముందుగా రిజిస్టర్ కావాలన్నారు. మొబైల్ యాప్ రిజి స్ట్రేషన్ అనంతరం మొబైల్ నెంబర్‌తో లాగిన్ చేసు కోవాలని తెలిపారు. సోలార్ రూఫ్ టాప్‌కు కిలో వాట్స్ మరియు సబ్సిడీ కొరకు బ్యాంక్ వివరములు పొందుపరిచి అప్లికేషన్‌ను అందజేయాలన్నారు. సోలార్ దరఖాస్తుదారుడు ప్రస్తుత గృహ వినియోగ కాంటాక్ట్ లోడ్ లేదా అంతకన్నా తక్కువ మాత్రమే వెబ్ పోర్టల్ నందు నమోదు చేయవలెను. అనంతరం కిలోవాట్స్‌కి సంబంధించిన చార్జీలు చెల్లించాల్సివుంటుందని చెప్పారు. వెబ్ పోర్టల్ నుండి అనుమతిపొందిన తరువాత సోలార్ ఏర్పాటు చేయుటకు సరఫరాదారుని ఎంచుకొని సబ్మిట్ చేయాలన్నారు. సోలార్ పరికరముల సరఫరాదారుడు సోలార్ ఏర్పాటు చేసిన తరువాత వెబ్ పోర్టల్ నుండి నిర్ధారణ పొందిన తరువాత విద్యుత్ శాఖ అధికారులు సంబంధిత గృహ ప్రదేశాన్ని వేరుగా పరిశీలించి అనుమతులు జారీ చేసి సోలార్ నెట్ మీటరు ఏర్పాటు చేస్తారన్నారు. అనంతరం సోలార్ వినియోగదారుడు బ్యాంక్ అకౌంట్ వివరములు, రద్దు చేయబడిన చెక్ ను వెబ్ పోర్టల్ నందు అప్లోడ్ చేయవలెను. బ్యాంక్ వివరములు తెలిపిన తరువాత సబ్సిడి నేరుగా సోలార్ వినియోగదారుని యొక్క బ్యాంక్ ఖాతాలో జమచేయబడుతుందని ఎస్ఈ తెలిపారు. విద్యుత్ వినియోగదారులు ఎవరికైనా "ప్రధానమంత్రి సూర్య ఘర్ యోజన"లో రాయితీతో ఇంటిపై సోలార్ రూఫ్ టాప్‌ను ఏర్పాటు చేసుకోవాలనుకుంటే సంబంధిత విద్యుత్ సిబ్బందిని కలిసి పూర్తి వివరములు తెలుసుకోవచ్చన్నారు. ప్రధానమంత్రి సూర్య ఘర్ యోజన కింద ఇప్పటి వరకూ 147 మంది దరఖాస్తు చేసుకోగా 37 మందికి సోలార్ రూఫ్ టాప్ ను అందజేయడం జరిగిందన్నారు. విద్యుత్ సరఫరా లో ఎటువంటి అంతరాయం ఉన్నా వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 1912 కు సంప్రదించాలన్నారు. కరెంటు నిలుపుదల సమయం లైన్ క్లియర్ యాప్‌లో, ప్రింట్



అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా ముందుగా తెలియజేస్తున్నామన్నారు. వ్యవసాయానికి ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 5గంటల వరకు నిరంతరంగా తొమ్మిది గంటలు విద్యుత్ సరఫరాను అందజేస్తున్నామని చెప్పారు. లూజ్ లైన్లు, పాడైన స్తంభాలు ప్రతి మంగళవారం గుర్తించి శుక్రవారం పనులు పూర్తి చేయడం జరుగుతుందన్నారు. స్తంభాలు, విద్యుత్ లైన్, ట్రాన్స్ఫార్మర్స్, ఒకచోట నుండి ఇంకొక చోటకి మార్చడానికి వినియోగదారుడు షిఫ్టింగ్ చార్జెస్ తప్పనిసరిగా చెల్లించాల్సివుంటుందని చెప్పారు. రీ - వేంపడు డిస్ట్రిబ్యూషన్ సెక్టార్ స్కీమ్ ద్వారా శ్రీకాకుళం కోస్టల్ ఏరియా మొత్తం అండర్ గ్రౌండ్ ద్వారా విద్యుత్ అందజేయడానికి చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. సమావేశంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ టెక్నికల్ జి.సురేష్ కుమార్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఆపరేషన్ ఎస్ బయ్యన్నాయుడు, సూర్య ఘర్ జిల్లా నోడల్ అధికారి బి.పెద్ది నాయుడు పాల్గొన్నారు.




## మహిళలను ప్రోత్సాహిస్తాం

**సంతబొమ్మాళి, ఆగస్టు 13(వార్త):** మహిళలను పారిశ్రా మిక వ్యక్తులుగా ప్రోత్సహించడం తమ లక్ష్యమని ఐసిడబ్ల్యూడిఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ పి శ్రీనివాసరావు అన్నారు. హనుమంతు నాయుడుపేటలో సమగ్ర శిశు మహిళ అభి వృద్ధి సేవా సంస్థ ఆధ్వర్యంలో మైక్రో లెండింగ్‌లో భాగంగా నిత్యవసర సరుకు లను మంగళవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ ఐసిడబ్ల్యూ సంస్థ అందిస్తున్న ప్రోత్సాహకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 56వేల మహిళా బృందలకు స్వయం ఉపాధి కల్పించామన్నారు. మహిళలు స్వయం ఆర్థిక అభివృద్ధికి, ఆర్థికంగా సహకరిస్తూ వారి జీవ నోపాధికి ఉపయోగపడే వివిధ రకాల వస్తు ఉత్పత్తి శిక్షణ, పరిశ్రమ స్థాపనకు పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో శ్రీకాకుళం, విజయనగరం జిల్లా ప్రాజెక్టు మేనేజర్లు జి.శ్రీనివాస రావు, అల్లు పోలి నాయుడు, శ్రీకాకుళం, విజయనగరం డివిజనల్ మేనేజర్లు కృష్ణ, శ్రీనివాస్, సంతబొమ్మాళి, టెక్కలి మండల కోఆర్డినేటర్లు చిన్నారెడ్డి, చరణ్, వివిధ గ్రామాల మహిళలు పాల్గొన్నారు.




## గర్భిణులకు రక్తపరీక్షలు

**హిరమండలం, ఆగస్టు13 (వార్త):** గర్భిణీలు క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవాలని వైద్యాధికారి సిహెచ్.సాయిగీత సూచించారు. మంగళవారం మండల కేంద్రం పిహెచ్‌సిలో పిఎంఎస్ఎవైలో భాగంగా 65 మంది గర్భిణీలకు రక్త పరీక్షలు నిర్వహించారు. అందులో 9 మంది గర్భిణీలు హైరిస్క్‌గా గుర్తించారు. వారిని జిల్లా కేంద్ర ఆసుపత్రికి పంపించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతీ నెలా పిఎంఎస్‌వై పథకంలో భాగంగా వైద్య పరీక్షలు చేయించుకోవాలన్నారు. గర్భిణీలు పౌష్టికాహారాన్ని తీసుకోవడం ద్వారా ఆరోగ్యంగా ఉంటారన్నారు. అలాగే జెమ్స్ ఆసుపత్రికి చెందిన గైనాకాలాజిస్ట్ నందిని,రేడియాలేజిస్ట్ అభిషేక్‌లు గర్భిణీలకు రూ.1000 విలువ గల రక్తపరీక్షలు, స్కానింగ్, హెచ్ఐవీ పరీక్షలు, సిఫిల్స్ స్క్రీనింగ్, క్షయవ్యాధి పరీక్షలు చేశారు. గర్భిణీలకు సత్యసాయి సేవా సమితి సభ్యులు భోజనాన్ని అందజేశారు. ఈమెతో పాటు వైద్యాధికారి ఫరూఖ్ హుస్సేన్, పిహెచ్ఎన్ మోహిణి, హెల్త్ విజిటర్ రోజారమణి, వైద్యసిబ్బంది సహకారం అందించారు.



## నేడు ఆదిత్యుని హుండీ లెక్కింపు

**అరసవల్లి, ఆగస్టు 13 (వార్త):** అరసవల్లి సూర్య నారాయణ స్వామి దేవస్థానం హుండీలను బుధవారం ఉదయం 8 గంటలకు లెక్కించనున్నామని ఉప కమిషనర్ ఎస్.చంద్రశేఖర్ తెలిపారు. దేవదాయ, ధర్మాదాయ శాఖ సిబ్బంది, అనువంశిక ధర్మకర్త, పాలక మండలి సభ్యులు, అర్చకులు, భక్తులు సమక్షంలో హుండీలు లెక్కిస్తామని మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.






## చట్టాలపై అవగాహన ఉండాలి

**శ్రీకాకుళం క్రైం, ఆగస్టు 13 (వార్త):**విద్యార్థులకు చట్టాలు, ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన అవసరమని శ్రీకాకుళం రూరల్ సీఐ కె.పైడిపు నాయడు అన్నారు. నైరాలోని ఆచార్య ఎన్.జి రంగా వ్యవసాయ కళాశాల విద్యార్థినులకే అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ యువత మత్తు పదార్థాలకు బానిసై విలువైన జీవితాన్ని కోల్పోతున్నారన్నారు. చదువుపై ప్రత్యేక దృష్టిసారించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు. సైబర్ నేరాల పట్ల అవగాహన కలిగివుండాలన్నారు. ఎవరైనా ర్యాంగింగ్ చేసినా, వేధింపులకు గురిచేసినా వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో ఎస్ఐలు వాసు నారాయణ, కె.వెంకటేష్, రేవతి, కళాశాల అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు. అలాగే గార పోలీస్‌స్టేషన్ పరిధిలోని వమరవల్లి డైట్ కళాశాలలో విద్యార్థినులకు ర్యాగింగ్, సైబర్ నేరాలు, హెల్మెట్ ధారణ, మైనర్ డ్రైవింగ్,మత్తు పదార్థాల వినియోగం, రవాణా వల్ల అనర్థాలపై విద్యార్థులకు పోలీసులు అవగాహన కల్పించారు.

## సీనియర్ జర్నలిస్ట్ పీఏ పంతులు మృతి



**టెక్కలి, ఆగస్టు13 (వార్త):** సీనియర్ జర్న లిస్ట్, రచయిత పిఏ పంతులు (87) సోమవారం సాయం త్రం మరణించారు. గత కొన్ని ఏళ్లుగా ఆయన అనా రోగ్యంతో బాధపడుతున్నారు. ఆయనకు భార్య, కుమార్తె ఉన్నారు. ఏపీయూడబ్ల్యూజే జిల్లా శాఖ తొలి అధ్యక్షులుగా పనిచేశారు. ఎంతో నిబద్ధతతో ఆయన ఉండే వారని ఐజే యు జాతీయ కార్యవర్గ సభ్యుడు నల్లి ధర్మారావు తెలిపారు. ఆయనతోపాటు ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎన్ ఈశ్వరరావు, సామ్నా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎంవిమల్లేశ్వరరావు, యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు జగదీష్, చింతాడ అప్పలనాయుడు, సామ్నా జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సింగూరు శ్రీనివాస్, కె చిన్నారావు, గరిమెళ్ళ ప్రెస్ క్లబ్ కార్యదర్శి ఎస్ నవచైతన్య, కోశాధికారి చౌదరి సత్యనారాయణ తదితరులు పంతులు మరణం పట్ల ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు.

## వ్యక్తిగత శుభ్రత పాటించండి



**శ్రీకాకుళం లీగల్, ఆగస్టు 13 (వార్త):**ఎచ్చెర్ల, రణస్థలం, మురపాకలో గల కేజీబీవీలను జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, ఆర్.సన్యాసి నాయుడు మంగళవారం సందర్శించారు. కేజీబీవీ ఆవరణతో పాటు తరగతి గదులు, డైనింగ్ హాల్, వంటగది పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సీజనల్ వ్యాధులు ప్రబలుతున్నందున విద్యార్థులు వ్యక్తిగత, పరిసరాల శుభ్రత పాటించాలన్నారు. చట్టాలపై అవగాహన కలిగివుండాలని సూచించారు ఆయన వెంట కేజీబీవీ ఉపాధ్యాయులు ఉన్నారు.

## మొక్కలు ఇప్పించాలని వినతి

**పలాస, ఆగస్టు13 (వార్త):** ఫారెస్ట్ రేంజ్ కార్యాలయంలో ఫారెస్ట్ రేంజ్ అధికారి మురలీకృష్ణని జనసేన పార్టీ సమన్వయకర్త డాక్టర్ దుర్గారావు, వజ్రపుకొత్తూరు జనసేన క్లస్టర్ ఇంచార్జ్ దువ్వాడ వంశీకృష్ణ చౌదరి, ధర్మారావు కలిశారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో చేపట్టబోయే మొక్కలు నాటే కార్యక్రమానికి నర్సరీ నుంచి మొక్కలు ఇవ్వవలసిందిగా ఫారెస్టు రేంజ్ అధికారిని కోరారు. అందుబాటులో ఉన్న నర్సరీలు దగ్గర నుంచి మొక్కలు అందిస్తామని చెప్పారు. పర్యావరణ సమతుల్యాన్ని దెబ్బ తినకుండా ఉండాలంటే ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని ప్రతి ఇంటి ముందు ఒక మొక్క నాటితే ప్రకృతిని పర్యావరణాన్ని పరిరక్షించిన వాళ్లమవుతామని దుర్గారావు చెప్పారు. గత కొన్నాళ్లుగా ఉద్దాన ప్రాంతంలో ప్రజలపై ఎలుగుబంట్లు దాడులు పెరిగాయని, వాటి నుంచి ప్రజలకు రక్షణ కల్పించాలని కోరారు.



## డెమొక్రటిక్ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా అధ్యక్షుడిగా కృష్ణారావు



**ఇచ్ఛాపురం, ఆగస్టు 13 (వార్త):** ఆంధ్రప్రదేశ్ డెమొక్రటిక్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జర్నలిస్ట్ యూనియన్ శ్రీకాకుళం జిల్లా అధ్యక్షుడిగా ఇచ్ఛాపురానికి చెందిన బిగ్ టీవీ రిపోర్టర్ పి.కృష్ణారావు నియమిస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ డీజే ఎఫ్ జర్నలిస్టు యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు యరమల కిషోర్ రెడ్డి విజయవాడలో ప్రకటించారు. రాష్ట్రంలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఏ యూనియన్‌తో అయినా కలిసి పోరాటానికి సిద్ధమన్నారు. ఈ సందర్భంగా శ్రీకాకుళం జిల్లా అధ్యక్షుడు పి.కృష్ణారావు మాట్లాడుతూ తనపై ఎంతో నమ్మకంతో జిల్లా అధ్యక్షుడుగా నియమించిన యరమల కిషోర్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. జిల్లాలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాడుతానన్నారు.ా



## స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు ముందస్తు పరేడ్

**శ్రీకాకుళం, ఆగస్టు 13 (వార్త):** జిల్లాలో 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు ఆర్ట్స్ కళాశాల ప్రాంగణంలో ముస్తాబౌతుంది. ముందస్తు ఏర్పాట్లుగా పోలీసులు మాక్ డ్రిల్ నిర్వహించారు. స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నామని, ఎస్పీ ఆదేశాల మేరకు పూర్తిస్థాయిలో కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని ఏఆర్ డి.ఎస్.పి శేషాద్రి తెలిపారు. జిల్లా పోలీసు యంత్రాంగం అంత స్టేడియంలో పనులతో నిమగ్నమయ్యారని ఎటువంటి ఇబ్బందులు లేకుండా ప్రశాంతమైన వాతావరణంలో సర్వాంగ సుందరంగా వేడుకలు జరిపేందుకు అందరూ కలిసికట్టుగా కృషి చేస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా అన్ని శాఖలు శకటాలు, ఎగ్జిబిషన్, జిల్లా యంత్రాంగం ఏర్పాటు చేయడం జరుగుతుంది. కార్యక్రమంలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా పూర్తిస్థాయిలో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. వేడుకలకు ప్రముఖులు, జిల్లా అధికారులు, రాజకీయ నాయకులు, విద్యార్థినీ విద్యార్థులు పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరవుతున్న దృష్ట్యా పూర్తిస్థాయి ఏర్పాట్లు చేయడం జరుగుతుందని డిఎస్పి తెలిపారు.

## వసతి గృహాల నిర్మాణాలకు స్థల పరిశీలన



**హిరమండలం, ఆగస్టు 13(వార్త):** మండలానికి మంజూరైన పిఎం జన్మన్ వసతి గృహాలు నిర్మాణాల ఏర్పాట్లకు చర్యలు తీసుకుంటున్నట్లు మండల విద్యాశాఖాధికారి కె.రాంబాబు చెప్పారు. మంగళవారం మండలంలో మంజూరైన రెండు వసతి గృహాలను జిల్లా సమగ్ర శిక్ష ఎఎల్‌సి కోఆర్డినేటర్ పూడి జనార్ధనరావుతో కలసి స్థల పరిశీలన చేసారు. మండలంలో గులుమూరు పంచాయతీ పరిధిలో సర్వే నెంబర్ 133లో ఎకరా 20 సెంట్ల భూమిని సేకరించటం జరిగిందన్నారు. అలాగే మరో గొడియాపాడు గ్రామ సమీపంలో సర్వే నెంబర్ 76 పరిధిలో ఎకరా ప్రభుత్వ స్థలాన్ని సేకరించటం జరిగిందన్నారు. వీటి నిర్మాణాలకు ప్రతిపాదనలు జిల్లా కలెక్టర్‌కు పంపనున్నామన్నారు. అనుమతులు వచ్చిన వెంటనే నిర్మాణాలు చేపడతామన్నారు. ఈయనతో పాటు రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

## గతంలో బీసీలపై దాడులు విస్మరించారా?

### టీడీపీ శ్రీకాకుళం జిల్లా అధ్యక్షుడు కలమట

**కొత్తూరు, ఆగస్టు 13 (వార్త):** తప్పు చేసిన వ్యక్తులపై చట్టం తన పని తను చేసుకుంటూ ముందుకు పోతుందని అని టీడీపీ శ్రీకాకుళం జిల్లా అధ్యక్షుడు కలమట వెంకటరమణ అన్నారు. మంగళవారం మాతల టీడీపీ క్యాంప్ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. గత ప్రభుత్వంలో 7 కోట్ల రూపాయలు ఆస్తిని దోచేసేందుకు జోగి రమేష్ కుటుంబ సభ్యులను పోలీసులు అరెస్టు చేశారన్నారు. దీనిపై జోగి రమేష్ వ్యాఖ్యలు చేయడం తగదన్నారు. బీసీలపై దాడులు ఎక్కువగా వైసీపీ ప్రభుత్వంలోనే జరిగాయన్నారు. అచ్చెన్నాయుడుపై అక్రమంగా కేసులు పెట్టి జైలుకు పంపించింది ఎవరో ప్రజలకు తెలుసన్నారు. బిసి నేతలు అయ్యన్నపాత్రుడు, కొల్లు రవీంద్ర, కూన రవి కుమార్‌తో పాటు తనపై కూడా గత ప్రభుత్వం అన్యాయంగా కేసులు పెట్టి ఇబ్బందులకు గురిచేసిందన్నారు. అప్పుడు కనిపించని బీసీలు నేడు జోగి రమేష్‌కు కనిపిస్తున్నారా అని ప్రశ్నించారు. సమావేశంలో టీడీపీ నాయకులు పీఎంజే బాబు, మాదారపు వెంకటేష్, రమణ మాదిగ, రామరాజు పాల్గొన్నారు.



## స్మృతి వనంలో నివాళి

**శ్రీకాకుళం, ఆగస్టు13 (వార్త):** నగరంలోని శాంతి నగర్ కాలనీలో ఉన్న స్మృతి వనంలో దేశ స్వాతంత్ర్యం కోసం, దేశ ఐక్యత కోసం పోరాడిన యోధుల విగ్రహాలకు బీజేపీ నాయకులు నివాళులు అర్పించారు. అంతకుముందు ఆ విగ్రహాలను శుభ్రం చేసి పూల దండలు వేసి పుష్పాంజలి ఘటించారు.















## అంతరాష్ట్ర క్రికెట్ టోర్నీ విజేతగా ఐసీసీ



**ఇచ్ఛాపురం, ఆగస్టు 13(వార్త):** స్థానిక సురంగి రాజా మైదానంలో జరిగిన ఐసీసీ క్రికెట్ టోర్నీలో విజేతగా ఐసిసి జట్టు నిలిచింది. భువనేశ్వర్ జట్టుపై విజయం సాధించింది. విజేతలకు ఎమ్మెల్యే బెందాళం అశోక్ ట్రోఫీ అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్రికెట్ అసోసియేషన్ ప్రతినిధి ఇలియాస్ అహ్మద్, జిల్లా క్రికెట్ సం ఘం ప్రతినిధులు శైలని, బెనర్జీ, ఎం.వెంకటరమణ, బర్ల తవిటయ్య, వెంకటరమణ, బత్తిని నాగరాజు, క్రీడాకారులు పాల్గొన్నారు.



## అంబేద్కర్ ఇప్పుడు గుర్తుకు వచ్చారా?

**ఇచ్ఛాపురం, ఆగస్టు 13 (వార్త):** బీజేపీ, వైసీపీలకు అంబేద్కర్ ఇప్పుడు గుర్తుకు వచ్చారా అని ఎస్పీ సెల్ నాయకులు దడ్డ గిరీష్ ఎద్దేవా చేశారు. బెల్లు పడ, త్రినాథ్ పేటకి వచ్చి ఇక్కడ నినాదాలు ఇవ్వడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఏనాడు జయంతి, వర్ధంతులకు రాని నాయకులు ఈరోజు రాజకీయ స్వార్ధం కోసం వినియోగిస్తే చూస్తు ఊరుకునేది లేదన్నారు.

Printed and published on behalf of CHOWDARI and printed at RTC complex, Arts colleage wall beside, Hodco colony,srikakulam. srikakulam dist. ANDHRAPRADESH STATE 532001 published at RTC complex, Arts colleage wall beside, Hodco colony, Srikakulam dist ANDHRAPRADESH STATE 532001 Editor: Chowdari Pramod E-mail:jatheeyavaartha @gmail.com.cell. 9963063761, 9160000247, RNI/APTEL:016413